క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన అచ్చ కొమురమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ సోమవారం పరామర్శించారు. అలాగే ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కంబాల రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఎంజాల రామస్వామి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, జెడ్పీటీసీ వంగ రవీందర్, ఎంపీపీలు మేకల స్వప్న, జక్కుల అనిత రమేష్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, సర్పంచ్ నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు, నాయకులు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వినయ్ మృతి తీరని లోటు

పరకాల : తెలంగాణ ఉద్యమకారుడు, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక కమిషన్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. పట్టణంలో సోమవారం వినయ్ సంతాప సభ నిర్వహించగా వినోద్‌కుమార్ మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడారు. తొలుత వినయ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చేయూత

శాయంపేట : శాయంపేట గ్రామానికి చెందిన సింగారపు సురేష్ కుటుంబానికి అతడితో కలిసి 1999–2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న స్నేహితులు చేయూత అందించారు. సురేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా అతడి టెన్త్ నాటి మిత్రులు అతడి కుటుంబానికి రూ.40 వేలు బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను సోమవారం అందజేశారు. తొలుత సురేష్ చిత్రపటానికి అతడి స్నేహితులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సురేష్ స్నేమితులు గాజె రాజేందర్, నల్లెల ఈదేందర్, మార్త సుమన్, సంతోష్, బాసాని రవి, సూర్యప్రకాశ్, సదానందం, మురళీ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారం



నడికూడ : మండల కేంద్రానికి చెందిన కాకి శ్రీకాంత్ (యాక్టర్)కు క్రాంతిజ్యోతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కళాకారుల నంది పురస్కారాలను 2023 నంది అవార్డును అందుకున్నాడు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ సినిమా, సీరియల్ రంగాల్లో అవకాశం కల్పించిన డైరెక్టర్లకు, అభిమానిస్తున్న అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం

శాయంపేట : 2007–08 విద్యా సంవత్సరంలో 10 తరగతి చదువుకున్న విద్యార్థులు వారి గురువైన మామిడి శరత్‌బాబు జ్ఞాపకార్థం హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు సోమవారం అన్నదానం చేశారు. అలాగే తమ స్నేహితుడైన మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నూనె వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా అతడికి రూ.14 వేలు సాయం అందించారు. తదనంతరం నవోదయ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు.

నియామకం

ధర్మసాగర్ : మండలంలోని పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన పెంజర్ల రాజ్‌కుమార్‌ను యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రాజ్‌కుమార్ విలేకరులతో సోమవారం మాట్లాడారు. కుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సంఘం జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీమా చెక్కు అందజేత

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి కొమురమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పార్టీ తరఫున రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆమె భర్త ఓదెలుకు సర్పంచ్ దేవేందర్‌రావు సోమవారం అందజేశారు. ఎంపీటీసీ సంపత్‌రావు, కోఆప్షన్ సభ్యుడు హసనొద్దీన్, వార్డు సభ్యుడు శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పూరిగుడిసె దగ్ధం

పరకాల : మండలంలోని నాగారంలోని ఎస్సీ కాలనీలో పసుల పూలమ్మకు చెందిన పూరిగుడిసె విద్యుదాఘాతానికి గురై దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి పరామర్శించాడు. రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బాధితురాలి కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

ధర్మసాగర్ : పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తెలిపారు. మండల కేంద్రంలోని ధర్మసాగర్ నుంచి దేవునూర్ మీదుగా దామెర వరకు రూ.1.60 కోట్లతో, ధర్మసాగర్ నుండి ఉనికిచర్ల వరకు రూ.కోటితో, ధర్మసాగర్ నుంచి నర్సింగరావుపల్లి మీదుగా కరుణాపురం వరకు రూ.80 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం బీటీ రోడ్డు వేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మ కవిత, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు జుబేదా, సర్పంచ్‌లు ఎర్రబెల్లి శరత్, తోట మంజుల, చిర్ర కవిత, చిర్ర రజిత, ఎంపీటీసీ బొడ్డు శోభ, సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, రావుల వెంకట్‌రెడ్డి, బొడ్డు సోమయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మండలంలోని చింతల్‌తండాలో రూ.4.90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ చాడ సరిత సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, సర్పంచ్ మురావత్ రాంచందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సాంబరాజు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు..

మండలంలోని సోడషపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఫిబ్రవరి 27న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన పైప్‌లైన్ పనులను గుండ్లసాగర్ గ్రామంలో ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి ప్రారంభించారు. అలాగే ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీడీపీ నిధుల నుంచి మంజూరు చేసిన రూ.10 లక్షల వ్యయంతో మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చాడ సరిత, సర్పంచ్ గాదె ధర్మారెడ్డి, ఉపసర్పంచ్ వంగ ఎల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, లోక్యతండా సర్పంచ్ మురావత్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాన చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

సమతుల ఆహారం తీసుకోవాలి

కమలాపూర్ : రక్తహీనత నివారణ కోసం విద్యార్థినులు, కిశోర బాలికలు సమతుల ఆహారం తీసుకోవాలని డాక్టర్ రేణుక సూచించారు. మండలంలోని ఉప్పల్, భీంపల్లి, కన్నూరు, గుండేడు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థినులు, కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేణుక మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు యూనిస్ మేరీ, ఇందిరా ప్రియదర్శిని, దేవేంద్ర, రజిత, సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్ శంభురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సునీత, మంజుల మాట్లాడారు. మెరుగైన ఆరోగ్యం కోసం చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. ఆర్‌బీఎస్‌కే డాక్టర్ క్రాంతి కుమారి మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల లాభాలపై వివరించారు. సుమారు 50 మంది విద్యార్థులకు ఏఎన్ఎం ఊర్మిళ హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సీతామహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు రత్నమాల, శ్వేత, జ్యోత్స్న, రమ, పుష్ప, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కరుణ, దేవమ్మ, పుష్పలీల, పద్మ, సులోచన, శ్రీవిద్య, వాణి పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జంగం రాణి, పీహెచ్ఎన్ సలోమీ, సర్పంచ్ కుక్క త్రావణ్య, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, అబ్దుల్ సత్తార్, ఏఎన్ఎం సౌందర్య, అంగన్‌వాడి సిబ్బంది పుష్పలీల, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సారయ్య మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు రాజేశ్వరి, పద్మ, సమ్మక్క, యశోద, రేణుక, దీపిక, ఉపాధ్యాయులు మధుకర్, మహేందర్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్ : పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దాలి



శాయంపేట : పల్లెల్లో పరిశుభ్రత, ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పి స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దాలని హనుమకొండ ఇన్‌చార్జ్ డీఎల్పీఓ రవిబాబు కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో స్వచ్ఛభారత్ మిషన్ రెండో విడత అమలు కార్యక్రమాన్ని పురస్కరించుకోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వీఓ లీడర్లకు, సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన మూడ్రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలను శుభ్రంగా ఉంచేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీపీ ఆపరేటర్ ప్రవీణ్, ఈసీ శ్రీనివాస్, ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి, ఎంపీఓ రంజిత్‌కుమార్, ఏపీఓ కీర్తి అనిత పాల్గొన్నారు.

వాహనాల వేలంతో రూ.7.95 లక్షల ఆదాయం



పరకాల : వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయగా రూ.7.95 లక్షల ఆదాయం సమకూరినట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ కె.జగన్నాథరావు తెలిపారు. స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయ ఆవరణలో డీపీఈఓ ఆర్.లక్ష్మణ్‌నాయక్ పర్యవేక్షణలో సోమవారం వాహనాలకు వేలం వేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.4,81,650లకు గానూ వేలం ద్వారా జీఎస్టీతో కలిపి రూ.7 లక్షల 94 వేల 950 ఆదాయం వచ్చినట్లు సీఐ వివరించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సైఎస్.పద్మ, సిబ్బంది లక్ష్మణాచారి, ఎస్.సమ్మయ్య, ఎం.శ్రీనివాస్, పి.రవీందర్, ఎ.నర్సింహరాములు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ల నిర్మాణంలో నిర్లక్ష్యంతో ప్రమాదాలు

● మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

పరకాల : జంక్షన్ల నిర్మాణంలో ప్రణాళిక, ముందుచూపు లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని బీజేపీ ఆలేరు పాలక్, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి తెలిపారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందస్తు ప్రణాళికలు లేకుండానే పట్టణంలో జంక్షన్ల నిర్మాణం చేపట్టడంతో ప్రజలు, వాహనదార్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులకు కాంట్రాక్ట్ పనులు ఇప్పించడంలో చూపుతున్న శ్రద్ధను నాణ్యత పాటించడంపై పర్యవేక్షించడంలో చూపడం లేదన్నారు. సిటిజన్ క్లబ్‌ను కూల్చి వేయించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులకు లబ్ధి చేకూర్చేలా అదే స్థలంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. హుస్నాబాద్ బీజేపీ పాలక్ డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, తదితర మహనీయులు విగ్రహాలను పున:ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం బీజేపీ ప్రభారి దేవునూరి మేఘనాథ్ మాట్లాడుతూ 105 బస్సులున్న ఆర్టీసీని 50 బస్సులు తీసుకొచ్చి డిపో మూసివేత దిశగా ప్రయాణించే పరిస్థితికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ.జయంత్‌లాల్, పట్టణ ఇన్‌చార్జ్ మేకల రాజవీర్, ప్రధాన కార్యదర్శి కె.విజయ్, కౌన్సిలర్లు పూర్ణచారి, భద్రయ్య, నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మొలుగూరి భిక్షపతి

విద్యార్థులకు క్రీడాదుస్తులు పంపిణీ



కమలాపూర్ : మండలంలోని శ్రీరాములపల్లికి చెందిన ఎన్ఆర్ఐ (అమెరికా) కంచనకుంట్ల శ్రీధర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో మండలంలోని భీంపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు రూ.40 వేల విలువైన క్రీడాదుస్తులు, షూలను సర్పంచ్ జవ్వాజి పద్మ కుమారస్వామి, ఎంఈఓ రాంకిషన్ రాజు సోమవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూస్ సమకూర్చిన శ్రీధర్‌రెడ్డికి సర్పంచ్ తోపాటు ఎస్ఎంసీ చైర్మన్ బోళ్ల సంపత్, ఎంఈఓ, హెచ్ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

'కంటి వెలుగు'తో సమస్యల పరిష్కారం



పరకాల : ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సోదా అనిత




నడికూడ : కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

పరకాల : కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పేదల కళ్లకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు. 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజని ఆధ్వర్యంలో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని నార్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీపీ మచ్చ అనసూర్య ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 ఏళ్లకుపైబడ్డ గ్రామస్తులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఎంపీఓ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

పరకాల : ఎండాకాలం నేపథ్యంలో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ రాము నాయక్ సూచించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో స్థానిక ఆస్పత్రులు, విద్యాసంస్థలు, పెట్రోల్ బంక్‌లు, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులతో అగ్నిప్రమాదాల నివారణ చర్యలపై సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆర్డీఓ రాము మాట్లాడారు. భవిష్యత్‌లో ఎండలు మరింత ముదిరి అగ్నిప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉన్న క్రమంలో ప్రతిఒక్కరూ ముందుజాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆస్పత్రుల్లో, విద్యాసంస్థల్లో, ఫంక్షన్ హాళ్లలో, ఇతర ప్రదేశాల్లో ఫైర్ సేఫ్టీ నియమాలు పాటించాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ రాము నాయక్

'కొత్తకొండ' హుండీ ఆదాయం రూ.8.39 లక్షలు



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయ హుండీలను సోమవారం లెక్కించగా మొత్తం రూ.8,38,586 ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి (ఈఓ) కిషన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, ఉప ప్రధాన అర్చకుడు రాజయ్య, అర్చకులు సదానందం, రాంబాబు, శ్రీకాంత్, రమేష్, శరత్‌చంద్ర, శివకుమార్, సందీప్, శ్రీధర్, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు

● రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ వంతీన్ అహ్మద్

ఎల్కతుర్తి : ఏకాగ్రతతో చదివితో ఉత్తమ ఫలితాలు సాధించడం ఖాయమని విద్యా శాఖ రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ సయ్యద్ వంతీన్ అహ్మద్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీని సోమవారం ఆయన సందర్శించారు. విద్యార్థినులకు మోడల్ ప్రశ్నపత్రంపై అవగాహన కల్పించారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీటొచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు జీవితంలో పదో తరగతి కీలక మలుపని చెప్పారు. క్రమశిక్షణతో ప్రణాళికాయుతంగా చదువుకుని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. తద్వారా పాఠశాల, తల్లిదండ్రుల కీర్తిప్రతిష్ఠలు ఇనుమడింపజేయాలని చెప్పారు. తొలుత విద్యార్థినులను పలు ప్రశ్నలతో విషయం పరిజ్ఞానంపై పరీక్షించారు. కార్యక్రమంలో డిస్టిక్ కోఆర్డినేటర్ రాధ, స్పెషల్ ఆఫీసర్ అనితదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు వంతీన్ అహ్మద్

సమష్టి కృషితోనే సంఘం అభివృద్ధి



ఎల్కతుర్తి : మాట్లాడుతున్న చైర్మన్ రవీందర్‌గౌడ్



కమలాపూర్ : మాట్లాడుతున్న సంపత్‌రావు

ఎల్కతుర్తి : సభ్యుల సమష్టి కృషితోనే ది విశాల సహకార సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో ఆ సంఘం 68వ వార్షిక మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సీఈఓ తిరుపతి జమ, ఖర్చుల నివేదిక చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ రవీందర్‌గౌడ్ మాట్లాడారు. గత పాలకవర్గ హయాంలో రూ.1.95 కోట్లు దుర్వినియోగం కాగా వాటిని వడ్డీతో సహా వసూలు చేస్తామని చెప్పారు. మొత్తం 86 శాతం మంది సభ్యులు వడ్డీ చెల్లిస్తున్నారని చెప్పారు. సమావేశంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, బ్యాంక్ వైస్ చైర్మన్ మునిగడు శేషగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, చెవుల కొమురయ్య, బ్యాంక్ డైరెక్టర్లు లోకిని సూరయ్య, బచ్చు వెంకట్రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం

కమలాపూర్ : సభ్యుల సహకారంతో సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్టు పీఏసీఎస్ చైర్మన్ పేరాల సంపత్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ పెట్రోల్ బంక్ ఆవరణలోని గోదాంలో సంఘం 63వ వార్షిక, 80వ సర్వసభ్య సమావేశం నిర్వహించగా చైర్మన్ సంపత్‌రావు అధ్యక్షత వహించి మాట్లాడారు. మండలంలోని అంబాలలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. తొలుత సీఈఓ బోటేమియా జమ, ఖర్చులను సభ్యులకు చదివి వినిపించారు. 2023–24 సంవత్సరానికి గాను రూపొందించిన అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. కార్యక్రమంలో కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ కృష్ణప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్లు రమేష్‌బాబు, శ్రీనివాస్, కుమారస్వామి, యాదగిరి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

● ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

ఎల్కతుర్తి : రాబోయే ఎన్నికల్లో అఖండ విజయం సాధించేలా బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి గార్డెన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలని చెప్పారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, సర్పంచ్ నిరంజన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, నాయకులు ఎల్తూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

సస్యరక్షణ చర్యలతో మెరుగైన దిగుబడి

ధర్మసాగర్ : పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపడితే మెరుగైన దిగుబడి వస్తుందని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మంగళ్ దీప్ తూటి తెలిపారు. మండలంలోని పెద్దపెండ్యాల, తాటికాయల గ్రామాల్లో హైదరాబాద్‌కు చెందిన భారతీయ వరి పరిశోధన స్థానం ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా వరిలో పురుగు మందులు, తెగుళ్ల నివారణ మందు, ఎరువుల పిచికారీ ప్రదర్శన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ్ దీప్ మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయాలని సూచించారు. సరైన సమయంలో తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే సమయం ఆదా కావడంతోపాటు ఎక్కువ విస్తీర్ణంలో పంటలను కాపాడి మంచి దిగుబడి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎకరా పొలానికి 5–6 నిమిషాల్లో స్ప్రే పూర్తి అవుతుందని చెప్పారు. పంట తెగుళ్ల బారిన పడితే ప్రాథమిక దశలోనే పిచికారీ చేయాలన్నారు. డ్రోన్లు పురుగు మందులు లేదా కలుపు మందులను పిచికారీ చేయగలవని చెప్పారు. డ్రోన్లు తీసని ఫొటోలను ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ ద్వారా మరింతగా విశ్లేషిస్తారని తెలిపారు. తెగుళ్లు, వ్యాధుల తీవ్రతకు సంబంధించిన సమాచారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెల్లి రత్నాకర్, రీసెర్చ్ స్కాలర్ అభిలాష్, మండల వ్యవసాయ అధికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్ల వాడకంపై వివరిస్తున్న అధికారులు

పల్లెల్లోని సమస్యల పరిష్కారానికి కృషి

ఐనవోలు : పల్లెల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వనమాల కనపర్తి, కొండపర్తి గ్రామాల్లో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులతో సోమవారం నిర్వహించిన మండల కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ఎనలేని చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పార్టీ అనుబంధ కమిటీల నియామకాన్ని పూర్తి చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, సొసైటీ వైస్ చైర్మన్లు తక్కళ్లపెల్లి చందర్‌రావు, మాదాసు బాబు, మండల కమిటీ బాధ్యులు బుర్ర రాజశేఖర్, మిద్దెపాక రవీందర్, వడిచర్ల శ్రీనివాస్, దుప్పెల్లి కొమురయ్య, జన్నపురెడ్డి దేవికారెడ్డి, మరుపట్ల నరేష్, గూబ అరుణ్ కుమార్, సర్పంచ్‌లు కట్కూరి రాజమణి, పోలెపాక స్వర్ణ, ఎంపీటీసీ రాజేందర్, ఆత్మ జిల్లా డైరెక్టర్ కట్కూరి రాజు, ఆగయ్య, రవి, కృష్ణమూర్తి, రాజు, శేఖర్, నాగరాజు, సమ్మిరెడ్డి, భూపాల్‌రెడ్డి, లావణ్య, మహేందర్, కొర్ని, ప్రభాకర్, స్వామి, సారయ్య, శంకర్, శ్రావణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోలెపల్లి శంకర్‌రెడ్డి